keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

సోమవారం 24, ఏప్రిల్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## కమ్యూనిస్టులకు పూర్వ వైభవం

తమ్మినేని వీరభద్రం



5 లో



2 లో

# ప్రజా సమస్యలు.. తెలుసుకుంటూ..

## అందరి విజ్ఞప్తులు స్వీకరిస్తూ

38వ రోజు జోరుగా సాగిన సీఎల్పీ నేత భట్టి పాదయాత్ర

జమ్మికుంట మండలం నుంచి కమలాపురంలోకి ప్రవేశించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

భట్టి విక్రమార్క పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మాజీ ఎంపీలు

దారి పొడవున ధాన్యం చూపిస్తూ విలపించిన అన్నదాతలు.. ఓదార్చిన భట్టి

వనం నాగయ్య, కెరటం న్యూస్

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తీసుకురావడానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 38వ రోజు హుజురాబాద్ నియోజకవర్గం లో జోరుగా సాగింది. ఆదివారం జమ్మికుంట మండలం శాంతినగర్ కాలనీ నుంచి బయలుదేరిన పాదయాత్ర మడిపల్లి, అంకుషాపూర్, కమలాపూర్ మండలం భీంపల్లి, ఉప్పల్ కమలాపూర్ మండల కేంద్రానికి చేరుకున్నది. సుమారు 16 కిలోమీటర్ల మేర సాగిన పాదయాత్రలో అడుగడుగున ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారిచ్చిన విజ్ఞప్తులను స్వీకరిస్తూ సీఎల్పీ నేతబట్టి విక్రమార్క తన పాదయాత్రను ముందుకు కొనసాగించారు.



2 లో

## ఈటలా.. నీ పిచ్చి మాటలు కట్టి పెట్టు

బీజేపీ నేత ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నేత వీహెచ్ ఫైర్



4 లో

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం బోనకల్ లో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

సీఎం హామీ ఇచ్చారు కానీ ఆచరణ లేదు

జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ సీపీఐ (ఎం) తోడుంటుంది

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని,పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి నున్నా



2 లో

## తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కమర్తపు మురళి



5 లో

## 'దేశ్ కా నేత కెసిఆర్' షార్ట్ ఫిల్మ్

# ప్రజా సమస్యలు తెలుసుకుంటూ...



మడిపల్లి గ్రామంలో నేరెళ్ల వెంకన్న వ్యవసాయ పొలం వద్ద తడిసిన ధాన్యాన్ని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పరిశీలించారు. శనివారం రాత్రి కురిసినకాల వర్షానికి దాదాపు 400 బస్తాల ధాన్యం తడిసి ముద్దయిందని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఐకెపి నిర్వాహకులు ఇబ్బందులు పెడతారని, రైతుల ఒత్తిడికి కొనుగోలు చేసిన రైస్ మిల్లర్లు బస్తాకు నాలుగు కేజీల ధాన్యం తరుగు తీసేయడం వల్ల తమకేమీ ప్రయోజనం కలగదని వాపోయాడు. అకాల వర్షం, రైస్ మిల్లర్ల దోపిడి వల్ల ఆరుకాలం కష్టపడిన తమకు మిగిలేది ఏమిటని మరో రైతు రాచమల్ల మహేందర్ ఆవేదన వ్యక్తం చేశాడు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని ఇలాంటి పరిస్థితుల్లో కౌలు ఎట్లా కట్టాలని కన్నీటి పర్యంత మవ్వడంతో ఆ రైతును భట్టి విక్రమార్క ఓదార్చాడు. మార్క్ఫెడ్ కొనుగోలు చేయకపోవడంతో మొక్కజొన్న పంటను రోడ్డుపైన ఆరబెట్టిన చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి పాదయాత్రకి ఎదురు వచ్చి మొక్కజొన్న కంకులను చూపిస్తూ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల 2500 క్వింటా ధర ఉన్నది ఇప్పుడు 1600కు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి తడిసిన మొక్కజొన్న ఇప్పుడు అంత ధర కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోయాడు. ఎం.ఏ బీఈడి చదివిన తనకు ఉద్యోగం రాకపోవడంతో వ్యవసాయ పనులకు వెళ్తున్నట్లు అంకుషాపూర్ గ్రామానికి చెందిన చెల్పురి అనిత ఆవేదన వ్యక్తం చేసింది. కష్టపడి చదువుకొని కోచింగ్ కి వెళ్తే పేపర్ లీకేజీ కావడం వల్ల చేసిన అప్పులు తీర్చడానికి తిరిగి పొలం పనులకు వెళ్తున్నానని కళ్ళల్లో ఉబికి వస్తున్న కన్నీళ్లను ఆపుతూ తన ఆవేదనను వెళ్లగక్కింది. ఆమె ఆవేదనను విన్న తర్వాత భట్టి విక్రమార్క కొంత భావోద్వేగానికి గురయ్యారు. కొలువుల కోసం కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దగాకోరు పరిపాలన వల్ల అవస్థలు పడుతున్న విద్యార్థుల కష్టాలు మరో ఎనిమిది నెలల్లో తీరిపోతాయని ఇందిరమ్మ రాజ్యంలో మీకు కష్టాలు కలవకుండా చూసుకునే బాధ్యత మాది అని వారికి భరోసా ఇచ్చారు. అంకుషాపూర్ లో గుండెగారి రాములు రాధా దంపతులకు సంబంధించిన పూరి గుడిసెను సీఎల్పీ నేత పరిశీలించారు. 10 సంవత్సరాల నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ తమకు ఇల్లు ఇవ్వలేదని రాధా ఆవేదన వ్యక్తం చేసింది. ఇటీవల జరిగిన ప్రమాదంలో తన భర్త కాలు విరిగి మంచానపడ్డాడని, అయినప్పటికీ వికలాంగుల పెన్షన్ కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంలో గుడిసె వేసుకొని ఇద్దరు పిల్లల తో బతుకుతున్నామని తనకు సొంత ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టుకోవడానికి కచ్చితంగా ఐదు లక్షల ఆర్థిక సాయం చేస్తామని ఆమెకు భట్టి హామీ ఇచ్చారు.

**నీటి కుంటలో తెలంగాణ క్రీడా ప్రాంగణం**

అంకుషాపూర్ గ్రామంలో నీటి కుంటలో ఉన్న తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పరిశీలించారు. క్రీడా ప్రాంగణం బోర్డు తప్ప మైదానం కనిపించడం లేదన్నారు. మిషన్ భగీరథ పథకం మాదిరిగానే ఊరూరుకి ఇలాంటి బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల సంపదను పాలకులు దోపిడీ చేస్తున్నారని దుయ్యబట్టారు. పాదయాత్ర కొనసాగిన గ్రామాల్లో మహిళలను





నేరుగా భట్టి విక్రమార్క కలిసి వారికి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలు నెరవేరాయా? "తెలంగాణను కేసీఆర్ బంగారం చేశాడని చెప్తున్నారు. మీఅందరి బతుకులు బంగారం అయినాయా? అంటూ ప్రజలను అడిగారు. తమకు మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని, మూడు ఎకరాల భూ పంపిణీ కాలేదని, రేషన్ దుకాణంలో బియ్యం తప్ప మరి ఇతర వస్తువులు ఇవ్వడం లేదని ప్రజలు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. అన్ని ఇస్తామని మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని మార్చుకుందాం సార్ మీరు గట్టిగా మాకోసం కొట్లాడండి అంటూ అంకుషాపూర్ ప్రజలు భట్టి విక్రమార్కను కోరారు. భీంపల్లిలో బింకూరి కుమార్ గొంగడి గొర్రె పిల్లతో స్వాగతం పలికి బహుకరించారు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులు అక్షయ ప్రణతి పుష్పగుచ్చం అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**పాదయాత్రకు సంఘీభావం**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పాదయాత్రకు మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్ సిరిసిల్ల రాజయ్య లు ఆదివారం అంకుషాపూర్ గ్రామానికి వచ్చి స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు. ఆ తర్వాత కమలాపూర్ వరకు భట్టి విక్రమార్కతో కలిసి కదం తొక్కారు.



# తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కమర్తపు మురళి

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ఆదివారం హైదరాబాద్ రాజమౌహళ్ల నారాయణగూడ పద్మశాలి భవన్ నందు అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధం గా తెలంగాణ పద్మశాలి సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగినది . తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మచ్చ ప్రభాకర్ రావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కమర్తపు మురళి మరియు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు . ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్థాపించిన అఖిలభారత పద్మశాలి సంఘం కి అనుబంధంగా తెలంగాణ పద్మశాలి సంఘం నారాయణగూడ లో ఈ కార్యక్రమం జరిగినది . ఇట్టి కార్యక్రమానికి గౌరవ ఎం ఎల్ సి ఎల్ రమణ , గౌరవ వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , మాజీ ఎమ్మెల్యే వర్థాల శ్రీరాములు , తెలంగాణ అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి మరియు ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం లు పాల్గొన్నారు . ఎల్ రమణ , శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మన పద్మశాలి జనాభా 30 లక్షల మంది ఉన్నారు కానీ రాజకీయంగా మన వాటా చాలా తక్కువగా ఉన్నది కాబట్టి కొత్తగా ఎన్నిక అయినా కార్యవర్గం అన్ని జిల్లాల్లో గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయిలలో రాజకీయంగా చైతన్యపరిచి రాబోయే ఎలక్షన్లలో సర్పంచులు గా , ఎంపీటీసీలుగా , జడ్పిటిసిలుగా , కౌన్సిలర్లు , కార్పొరేటర్లుగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నది . ఆ దిశగా రాజకీయంగా ఎదిగితేనే మన పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని వారు పిలుపునిచ్చారు . జూన్ 4వ తారీఖున హైదరాబాదులో పద్మశాలి శంఖారావం సభను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి 33 జిల్లాల్లో ఉన్న పద్మశాలీలందరూ కూడా సభలో పాల్గొని మన సత్తా చాటాలని అన్నారు . 33 జిల్లాల లకు సంబంధించిన పద్మశాలీలు పెద్ద ఎత్తున హాజరై ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది తెలిపారు . ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుండి ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు పెండెం జనార్ధన్ , యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బండారి శ్రీనివాస్ , ఎంప్లాయిస్ విభాగం జిల్లా అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ , రిటైర్డ్ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి కొండలరావు , మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సునీత , వింజమూరి సంధ్యారాణి , గుడ్ల శ్రీనివాస్ , కమర్తపు శ్రీధర్ , పులిపాటి సంపత్ , రచ్చా శ్రీనివాస్ , పంతంగి అశోక్, పారుపల్లి సత్యనారాయణ, దేవరశెట్టి సత్యనారాయణ, మొరం పాపారావు, గద్దె వెంకట్రావు, మరిపల్లి భాస్కర్, కమర్థపు శ్రీను, ఎలగందుల సత్యనారాయణ, కమర్తపు నాగేశ్వరరావు, పిల్లలమర్రి విజయలక్ష్మి, భీమనపల్లి సంధ్య , పంతంగి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఈటలా.. నీ పిచ్చి మాటలు కట్టిపెట్టు

## బీజేపీ నేత ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నేత వీహెచ్ ఫైర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీజేపీ నాయకులు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు (వి హెచ్) ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో ఈటల చేసిన ఆరోపణలు ఖండిస్తూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో మాట్లాడుతూ%ా% ఈటల బీజేపీ చేసిన తప్పును కప్పి పుచ్చే పనిలో నిమగ్నమయ్యారని విమర్శించారు. ప్రజా సమస్యలను వదిలేసి కాంగ్రెస్ పై నిరాధార అరోపణపలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజెపి ప్రజలకు ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికార పార్టీలో ఉన్న రాజేందర్ రాష్ట్రంలో కే సీ ఆర్ అవినీతి పై ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. ఏ అధికారం లేకపోయినా సీఎం కే సీ



ఆర్ పై కేసులు పెట్టిన దమ్ము ధైర్యం ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తి పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడాలని సవాల్ విసిరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వా ళ్ళ దుర్గా ప్రసాద్, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, పీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఏమ్మెల్సి పోట్ల నాగేశ్వరావు , బెల్లం శ్రీనివాసరావు, జ్ఞానేశ్వర్, కొత్త సీతారాములు, బొడ్డు బొందయ్య, బేహెచ్ రబ్బానీ, మలీదు వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, కిరణ్ కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కల్లూరు ఆత్మీయ సమావేశానికి మంత్రులు హరీష్ రావు పువ్వాడతో కలసి హాజరు

# నేటి నుంచి జిల్లాలో ఎంపీ నామ పర్యటన

**ఖమ్మం, ఏప్రిల్ 23, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంటు సభ్యులునామ నాగేశ్వరరావు ఈ నెల 24వ తేదీ సోమవారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించ నున్నారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం కల్లూరులో జరిగే పార్టీ ఆత్మీయ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి హరీష్ రావు, రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి పాల్గొంటారు . ఈ సందర్భంగా జిల్లాలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లోను, పార్టీ ఆత్మీయ సమావేశా ల్లోనూ నామ పాల్గొంటారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను నామ పరామర్శిస్తారు.పార్టీ ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోబిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

# హమాలీల సంక్షేమ బోర్డు, పథకాల అమలు కోసం చలో హైదరాబాదును జయప్రదం చేయండి

### హమాలి వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు పిలుపు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

హమాలీలందరికి భవన నిర్మాణం కార్మికుల వలె వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇతర డిమాండ్ల సాధన కోసం ఈనెల 29న చలో లేబర్ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ ధర్నాలో హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు పిలుపునిచ్చారు. స్థానిక మంచి కంటి భవనంలో జిల్లా ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా విస్తృత సమావేశం భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వంగూరి రాములు మాట్లాడుతూ 55 సంవత్సరాలు వయస్సు పైబడిన హమాలీలకు నెలకు 6000/- పెన్షన్ ఇవ్వాలని, అన్ని రకాల హమాలీలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం, గుర్తింపు కార్డులు, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం, గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు.



జిల్లా కార్యదర్శి యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వంతో సంబంధం ఉన్న మార్కెట్ యార్డ్, సివిల్ సప్లై, బేవరేజెస్, ఎఫ్ సి ఐ, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లలో పని చేసే వారిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఐ రోల్ ఓ తీర్మానం ప్రకారం 50 కాలేజీలకు మించి బస్తా ఉండకూడదని, జీసీసీ హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, హమాలీ కార్మికులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో విశ్రాంతి గదులు, టాయిలెట్స్ కట్టించాలని, ఐకెపి హమాలీలకు ప్రభుత్వం మే బిల్లులు చెల్లించి, తాడు, కాటా మామూలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం 29న జరిగే చలో లేబర్ కమిషనర్ ఆఫీస్, హైదరాబాదులో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుషాకుల లింగయ్య, జిల్లా నాయకులు మండల వీరస్వామి, సోమనబోయిన వెంకటేశ్వర్లు, ఈగ మల్లారెడ్డి, మద్ది శ్రీను, మట్టిపల్లి వెంకన్న, కోడి వెంకన్న, ఏ వెంకటేశ్వర్లు, శ్రీశైలం, కృష్ణ, వెంకటనారాయణ, హెచ్ పీరయ్య, మీనాల మల్లికార్జున్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ ఉపాధ్యాయుడు శెట్టిపల్లి

### సంస్మరణ సభలో డిఈవో

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సుదీర్ఘకాలం పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఎందరి భవిష్యత్తునో తీర్చిదిద్దిన దివంగత శెట్టిపల్లి సత్యనారాయణరావు ఆదర్శ ఉపాధ్యాయుడని ఖమ్మం విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ తెలిపారు. నేటి తరం ఉపాధ్యాయులకు ఆయన మార్గదర్శి అని అన్నారు. ఇటీవల మృతిచెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు శెట్టిపల్లి సత్యనారాయణరావు సంస్మరణ సభ ఆదివారం ఖమ్మంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగింది. కెవి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో సోమశేఖర శర్మ మాట్లాడుతూ అంకిత భావానికి సత్యనారాయణ రావు నిలువెత్తు నిదర్శనమన్నారు. తాను ఏ పాఠశాలలో పని చేసినా ఆ పాఠశాల అభివృద్ధి కోసం, ఆ పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదిగేందుకు పాటు పడ్డారని ఆయన తెలిపారు. ఉద్యోగ విరమణ తర్వాత సైతం విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉచిత సేవలను అందించారని శర్మ గుర్తు చేశారు. ప్రస్తుత సమాజానికి సత్యనారాయణరావు లాంటి ఉపాధ్యాయులు అవసరం అన్నారు. పిఆర్టియు మాజీ నాయకులు కృష్ణమోహన్, విశ్రాంత అధ్యాపకులు సుదర్శన్ రెడ్డి, బస్వారావు, రాజేశ్వరరావు, సత్యనారాయణ రాజ్, దుగ్గినేని శ్రీనివాసరావు. పిఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు యనమద్ది వెంకటేశ్వరరావు (వైవి), మధు, వీరబాబు, సురేష్,



కుటుంబ సభ్యులు సిహెచ్ హన్మంతరావు, ఎర్రబెల్లి వివేకానంద, శ్వేత, పానుగంటి కృష్ణచైతన్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడికి వినతి పత్రం అందజేత

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ఆదివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ ను హైదరాబాద్లోని తన కార్యాలయంలో ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు తాళ్లూరి దిలీప్ చౌదరి కలిసిన్యాయవాద సమస్యలపై వినతి పత్రం అందజేశారు.. వెంటనే స్పందించిన వినోద్ కుమార్ నూతనంగా బార్ కౌన్సిల్లో నమోదు కాబడిన జూనియర్ న్యాయవాదుల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య హెల్త్ కార్డులు వెంటనే మంజూరుచేయాలని లా సెక్రెటరీని చరవాణి ద్వారా ఆదేశించారు అలాగే గతంలో హెల్త్ కార్డు కలిగిన న్యాయవాదులకు జిల్లా కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ నెట్వర్క్ హాస్పిటల్స్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.. న్యాయవాదుల అభివృద్ధికై తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందనని, న్యాయవాదుల రక్షణకై న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు



చేయడంలో ఒక న్యాయవాదిగా కృషి చేస్తానని మరియు దళిత న్యాయవాదులందరికీ దళిత బంధు వర్తించేలా కృషి చేస్తానని మరియు న్యాయవాది మరణించిన ఎడల ప్రస్తుతం బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఇస్తున్న నాలుగు లక్షల రూపాయలు కాకుండా అదనంగా ప్రభుత్వం తరపున మరో నాలుగు లక్షలు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే న్యాయవాదుల అభివృద్ధి కోసం గతంలో 100 కోట్లు కేటాయించిందని మరో 100 కోట్ల నిధులు ముఖ్యమంత్రి కెసిఆర్ తో మాట్లాడి న్యాయవాద సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు



# కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి పది లక్షల రూపాయలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు ఉదయం 10:30 గంటలకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు ఈ ధర్నాకు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈరోజు ఆదివారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండటానికి ఇల్లు లాంటి కనీస సౌకర్యాల్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు. కానీ ,తెలంగాణలో గత పది ఏళ్లుగా నివసిస్తున్నటువంటి కుటుంబాలకు ఇంటి స్థలం గాని, ఇండ్లు గాని ఇచ్చిన చరిత్ర లేదు ,గత ప్రభుత్వాలు ఇచ్చిన టిక్కీ లాంటి ఇళ్లలో ఉండటం సాధ్యం కాదని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చి లక్షల్లో అవసరం కాగా వందల్లో ఇచ్చి అవి కూడా అవినీతి ఆశ్రితపక్షపాతానికి గురై ప్రజలకు అందుబాటులోకి రాకుండా పోయాయని విమర్శించారు. ఖమ్మం నగరంలో గ్రామీణ ప్రాంతాల నుంచి జీవనోపాధి కోసం వచ్చి నివసిస్తున్న ప్రజలకి ఇల్లు లేక మురికి కూపాలలో నివాసం ఉంటూ ,అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అలాంటి వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలుదేఅన్నారు, గ్రామీణ ప్రాంతాలలో సైతం పెరిగిన జనాభా కి అనుగుణంగా ఇంటి స్థలాలు ఇల్లు లేకపోవడం వల్ల ఒకే ఇంటిలో రెండు ,మూడు కుటుంబాలు కాపురాలు చేస్తున్నాయని, సొంతంగా స్తలం కొనుక్కోవటానికి గజం పదివేల రూపాయలకు తక్కువగా లేదని ఈ నేపథ్యంలో రెక్కాడితే గాని డొక్కాడని బడుగు జీవులు సొంతంగా ఇంటి స్థలం కొనే పరిస్థితి లేదని కనుక ప్రభుత్వమే ఇంటి స్థలం ఏర్పాటు చేసి పది లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి సహాయం చేయాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం 24 వ తారీకు సోమవారం ఉదయం పదిన్నర గంటలకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు,మలీదు నాగేశ్వరరావు, జి రామయ్య, తుడుం ఝాన్సీ, ఆవుల మంగతాయి కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజలను అజ్ఞానం లో ఉంచేందుకు ప్రభుత్వాలు మూఢ విశ్వాసాలను ప్రోత్సాహిస్తున్నాయి

### జాతీయోద్యమ సమ భావన స్ఫూర్తి దెబ్బతింది

### డాక్టర్ చీకటి భారవి

**వైరా, కెరటం న్యూస్**



ప్రజలను అజ్ఞానం లో ఉంచేందుకు పాలకవర్గం నిత్యం ప్రయత్నం చేస్తుంది అని ప్రముఖ వైద్యులు చీకటి భారవి అన్నారు.పాఠ్య పుస్తకాలలో సమాజ పరిణామం శాస్త్రీయ విశ్లేషణ తొలగింపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి అని అన్నారు, ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన వైరా స్టడీ సర్కిల్ లో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ భారవి మాట్లాడుతూ మూఢ విశ్వాసాలు సమాజ రుగ్మత అని అన్నారు, భారత దేశం లో సైన్స్ టెక్నాలజీ కార్పొరేట్ సంస్థల లాభాలు కు ఉపయోగపడుతుంది, ప్రజలను మాత్రము అంధ విశ్వాసాలు వైపు తిరిగి వెనక్కి తీసుకుపోయి పరిస్థితి దాపురించింది అన్నారు, జాతీయోద్యమ సమ భావన స్ఫూర్తి దెబ్బ తింటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బోడపట్ల రవీంద్ర్, డాక్టర్ పిల్లలు మర్రి సుబ్బారావు, సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత,పారుపల్లి కృష్ణారావు, మందడుపు రామారావు, నారికొండ అమరేంద్ర వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం బోనకల్ లో

# టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**సీఎం హామీ ఇచ్చారు కానీ ఆచరణ లేదు**

**జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ సీపీఐ (ఎం) తోడుంటుంది**


**రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని,పాలడుగు భాస్కర్,**

**జిల్లా కార్యదర్శి నున్నా**

ఖమ్మం, ఏప్రిల్ 23, కెరటం న్యూస్

సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయం పలుమార్లు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు దృష్టికి జర్నలిస్టుల సమస్యను తీసుకెళ్లామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మద్దతు ఇచ్చే సందర్భంలోనూ సీపీఐ (ఎం) సీఎం ముందు ఉంచిన ప్రధాన డిమాండ్లలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య ఒకటని పేర్కొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం బోనకల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆదివారం చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి పోతినేని, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మధిర




నియోజకవర్గ ఎన్నికల ఇన్ చార్జి పాలడుగు భాస్కర్, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి గౌరవంగా ఉంటుంది కానీ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయని తెలిపారు. జర్నలిస్టులో ఆందోళనలు చేసే వరకు పరిస్థితి రాకుండా ప్రభుత్వం చూడాల్సిందన్నారు. పాత్రికేయులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదన్నారు వారు అడిగింది కేవలం ఇళ్ల స్థలాలు మాత్రమేనని తెలిపారు. అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి ముందు సిపిఐ (ఎం) జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పెట్టిందన్నారు. సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం ఆరు నెలలైనా ఆచరణలో పెట్టకపోవడం తగదన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం అయ్యేవరకు వారు నిర్వహించే ఆందోళనలకు సిఐటియు మద్దతుగా నిలుస్తుంది అని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పైన ఓరాజకీయ పార్టీగా సిపిఎం అండగా నిలబడిందని ఖమ్మంలో జరిగిన ఆందోళనలకు మద్దతుగా నిలబడిన విషయాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో పాల్గొనేందుకు ఖమ్మం వచ్చిన సీఎంకు సిపిఐ(ఎం) పలు సమస్యల పైన వినతి పత్రం ఇచ్చిందని దానిలో అతి ప్రధాన డిమాండ్లలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేది ఒకటన్నారు. ఆనాటి సభలో సీఎం హామీ ఇచ్చిన మేరకు జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. జిల్లా కేంద్రంలో ఉన్న పాత్రికేయులతో పాటు మండలాలు, నియోజకవర్గ కేంద్రాల్లోని జర్నలిస్టులకూ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ప్రభుత్వం హామీ ఇవ్వడమే కానీ ఆచరణ లేదని బిజెపి జిల్లా నాయకులు నాయక్ విమర్శించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం అయ్యేవరకు దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగానే బోనకల్ లో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు,కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

యూనియన్ జిల్లా కోశాధికారి తేనే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అంజయ్య,చేబ్రోలు నారాయణ,కోట రవికుమార్,కోటి శివారెడ్డి,వెంకన్న,శ్రీనివాస్,వేలాద్రి,బాజీ,సత్యనందం, బడే పవన్,పెంటు,ముఖేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



**అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు**

**నిరుద్యోగులను, రైతులను ఆదుకోవాలి**

**విలేకరుల సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు**

**వి. హన్మంతు రావు**

అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని మాజీ పార్లమెంటు సభ్యులు వి హెచ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రబీ సీజన్ ముగుస్తున్నప్పటికీ ఎక్కడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని అన్నారు. అకాల వర్షాలతో రైతులకు పంట ఉత్పత్తులు నిల్వచేసుడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చేతికొచ్చిన పంట అకాల వర్షాలతో దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులను, రైతులను కేసీఆర్ నిలువునా మోసం చేస్తున్నారని మండి పడ్డారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటదని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ప్రజా సమస్యలపై కొట్లడుతున్నరాని అన్నారు. అందుకే వారిపై లేని పోని అవాకులు చెవాకులు పేలి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. మోడీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి అధికారం వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటున్నారని అన్నారు. ఇది ప్రశ్నించినందుకు రాహుల్ పై అనర్హత వేటు వేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయించారని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చి యెనిమిది ఏండ్లు అవుతున్న ఇంతవరకు ఓబీసీ రిజర్వేషన్ గురించి మాట్లాడలేదని ప్రశ్నించారు. మోడీ కి తన బీనామిల పై ఉన్న ప్రేమ దేశ ప్రజలపై లేదని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ మోడీ తోడు దొంగలని ఆయన దేశాన్ని, ఈయన రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఇద్దరి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 24న జిల్లా కాంగ్రెస్ అధ్యార్యంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని దీనికి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ ర్యాలిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మాజీ మత్రి సంబాని చంద్రశేఖర్ మాట్లాడుతూ..పోరాటాల పురిటగడ్డ ఖమ్మం అని ఖమ్మం నుండి ఏ ఉద్యమం మొదలు పెట్టిన అది ఖచ్చితంగా విజయవంతం అవుతుందని అన్నారు. నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరుధ్యోగ పోరుబాట నిర్వహిస్తున్నామని ఈ ఉద్యమంతో అధికార పార్టీ వెన్నూల్లో వణుకు పుట్టించాలని అన్నారు. దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశాలు దొరుకుతాయని అన్నారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో నిరుద్యోగులకు 2500 నిరుద్యోగ భృతి కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. అనంతరం జిల్లా , నగర కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ.. నిరుధ్యోగ నిరసన ర్యాలీ ని విజయవంతం చేయాలని మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగానే డార్విన్ సిద్ధాంతానికి తొలగింపు

ఖమ్మం, కెరటం న్యూస్

**మానవ మనుగడకు శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి తోడ్పడుతున్న డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్య అంశాల్లో అంశంలో ఉంచాలి.. సిపిఎం**

వైరా, కెరటం న్యూస్



సిబిఎస్ఇ పదవ తరగతి పాఠ్య అంశాల నుంచి డార్విన్ సిద్ధాంతం తొలగించడం అంటే శాస్త్ర సాంకేతిక రంగాల నుంచి విద్యార్థులను దూరం చేసి మూడో విశ్వాసాలు పెంచేందుకు ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగా డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుంచి తొలగిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం అభిప్రాయపడ్డారు. ఆర్ఎస్ఎస్ కనుసనల్లో బిజెపి ప్రభుత్వం శాస్త్రీయ విద్యాపై దాడి చేస్తుందని దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జాతీయ ఉద్యమంలో హిందూ ముస్లిం ఐక్యతను, గాంధీ హత్య సంబంధించిన పాటలను తొలగించి, దేశంలో విద్యను మూఢత్వాలకు నెట్టి విద్యా కాసాయికరణ చేసే ప్రయత్నంలో భాగంగానే చరిత్రను వక్రీకరించి, రద్దు చేస్తుందని ఆయన తెలిపారు. డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలు ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సైన్స్ చరిత్ర లేకపోతే ఈ దేశానికి భవిష్యత్తు లేదు. తొలగిస్తున్న పాఠాలను మళ్ళీ పునర్దన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి తన మతోన్మాద తిరోగమన సిద్ధాంతాలను భావజాలాన్ని వ్యాప్తికి మేధావులు, ప్రజాస్వామ్యక వాదులు, శాస్త్రజ్ఞులు, వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకవైపున ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల ద్వారా అభివృద్ధి అవుతుంటే మూడో విశ్వాసాల వైపు భారతదేశాన్ని తీసుకెళ్లే ప్రయత్నం బిజెపి ఆర్ఎస్ఎస్ చేస్తుందని ఆయన ఒక ప్రకటనలో గుర్తు చేశారు. దేశభక్తి తో భారతీయులందరూ శాస్త్ర సాంకేతిక రంగాలను కాపాడుకోవాలని శాస్త్ర విద్యా కోసం కృషి చేయాలని కోరారు.

# కమ్యూనిస్టులకు పూర్వ వైభవం





## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

## ముజ్జుగూడెంలో ఎర్రజెండా యాత్ర ప్రారంభం

**కెరటం న్యూస్, నేలకొండపల్లి 23**

దేశ్వాప్తంగా కమ్యూనిస్టులకు పూర్వ వైభవం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నవతెలంగాణ నేలకొండపల్లి 23 ముజ్జుగూడెంలో ఎర్రజెండా యాత్ర తిరిగి ప్రారంభమైందని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో జోనల్ స్థాయి పార్టీ జనరల్ బాడీ సమావేశం సిరికొండ ఉమామహేశ్వరి అధ్యక్షతన జరిగింది. తొలుత గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు, రైతులు, కార్మికులు కష్టజీవులు తరపున పోరాడుతూ సమసమాజ స్థాపన కోసం అనునిత్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో దేశవ్యాప్తంగాను, తెలంగాణ రాష్ట్రంలో కూడా కమ్యూనిస్టులకు పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. అందులో భాగంగా కేంద్రంలోని మతోన్మాద బిజెపి పార్టీని గద్దె దించేందుకు కలిసి వచ్చే పార్టీలతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నవీన్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, దేగల వెంకటేశ్వరరావు, మారుతి కొండలరావు, శాఖ కార్యదర్శి దండా సూర్యనారాయణ, ఉండేమోదుగుల జనార్దన్ రావు, సిరికొండ నాగేశ్వరరావు, దండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 'దేశ్ కా నేత కెసిఆర్' షార్ట్ ఫిల్మ్

**- త్వరలో షూటింగ్ ప్రారంభం**
**- జాతీయ రాజకీయాలలో కేసిఆర్ పాత్రపై చిత్రీకరణ**
**- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ నెల చివరి వారంలో చిత్రీకరణ ప్రారంభం**
**- విలేకర్ల సమావేశంలో దర్శక నిర్మాత, జర్నలిస్ట్ షేక్ జానీపాషా**

**ఖమ్మం, ఏప్రిల్ 23, కెరటం న్యూస్**



'దేశ్ కా నేత కేసిఆర్' అనే షార్ట్ ఫిల్మ్ ను ఈ నెల చివరిలో ఖమ్మంలో చిత్రీకరణ నిర్వహిస్తున్నట్లు షార్ట్ ఫిల్మ్ దర్శక నిర్మాత, జర్నలిస్ట్ షేక్ జానీపాషా పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అదేవిధంగా జాతీయ రాజకీయాలలో ఆయన సంకల్పం తదితర పలు అంశాలపై చిత్రీకరించి ప్రజల్లోకి కేసిఆర్ పాలనను ఆయన సంకేతాన్ని చిత్రం ద్వారా తీసుకెళ్తున్నానని డైరెక్టర్ షేక్ జానీపాషా వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, నాటి ఉద్యమ నేత, బంగారు తెలంగాణ లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి వేస్తున్న అడుగులు, టిఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితిగా నామకరణం చేసి, ధైర్య సహసాలతో జాతీయ రాజకీయాలలో కెసిఆర్ రాణించే తీరు తెన్నులు, భవిష్యత్ కార్యాచరణ భారతదేశ వ్యాప్త ప్రజలకు జరగబోయే అభివృద్ధి సంక్షేమ ఫలాలు తదితర అంశాలపై 'జాని క్రియేషన్స్' పతాకంపై 'దేశ్ కా నేత కెసిఆర్' అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని ఈనెల చివరి వారంలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మంలో 20శాతం, హైద్రాబాద్లో 80శాతం షూటింగ్ ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీ చిత్రంలో ఖమ్మం జిల్లాకు చెందిన మరో హీరోయిన్ వశిష్ఠ చౌదరి, నమస్తే సేట్ జీ (ఫేమ్) హీరోయిన్ స్వప్న చౌదరి అమ్మినేని, ప్రేమశక్తి ఫేమ్ హీరోయిన్ షహరీ, సీనియర్ బుల్లితెర, వెండితెర నటులు షేక్ లాల్ జాన్ పాషా, సీనియర్ నటులు కోటయ్య, శోభన్, శారధ, జబర్దస్ తారాగణం తదితరులు ఈ డాక్యుమెంటరీ ఫిల్మ్ లో నటించనున్నట్లు తెలిపారు. ఈ డాక్యుమెంటరీ చిత్రం రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలపై ప్రజలు లబ్ధిపొందుతున్న తీరుతెన్నులు, సిఎం కెసిఆర్ జాతీయ స్థాయిలో వేస్తున్న అడుగులు, ఆయన అంతిమ లక్ష్యం పలు అంశాలపై ఈ డాక్యుమెంటరీ చిత్రం ప్రధాన ఇతివృత్తంగా ఉంటుందన్నారు. ఫ్యామిలీ డ్రామాతో చిత్రీకరణ సాగుతూ.. తెలంగాణ నటీనటులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. 90 సెకన్ల నిడివిగల ఈ డాక్యుమెంటరీ చిత్రాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సినిమా థియేటర్లలో ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. డాక్యుమెంటరీ పూర్తి చిత్రం 12 నుండి 15 నిమిషాలు ఉంటుందన్నారు. చిత్రీకరణ అనంతరం మంత్రి కేటీఆర్ చేత పోస్టర్ ఆవిష్కరణ, ముఖ్యమంత్రి కెసిఆర్ చేత పూర్తి చిత్రంను ఆవిష్కరించేవిధంగా సన్నాహాలు చేస్తున్నట్లు దర్శక నిర్మాత, సీనియర్ జర్నలిస్ట్ షేక్ జానీపాషా పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సీనియర్ నటులు షేక్ లాల్ జాన్ పాషా, శోభన్, కోటయ్య, శారధ నటీనటులు పాల్గొన్నారు.



## అకాల వర్షం అపార నష్టం

### తడిసిన ధాన్యం మొక్కజొన్న

### వడగండ్ల వానతో పగిలిన రేకులు

**కెరటం న్యూస్, నేలకొండపల్లి 23**

ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం కలిగించింది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్న, మిర్చి వంటి పంటలు తడిసి ముద్దయ్యాయి. ఒక్కసారిగా గాలి దుమారంతో వచ్చిన వడగండ్ల వాన మండలంలో బీభత్సం సృష్టించింది. వర్షం నుండి కల్లాల్లో ఆరబోసిన పంట ఉత్పత్తులను కాపాడుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో వడగండ్ల వానతో ఓ ఇంటి పైకప్పు రేకులు పగిలిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో పంట ఉత్పత్తులు మొత్తం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పంటలు పండిస్తే అమ్ముకునే సమయంలో అకాల వర్షం తాకిడితో పంట మొత్తం తడిసిపోవడంతో రైతులు లబోదిబో మంటున్నారు. గత రెండు విడతలుగా అకాల వర్షంతో కల్లాల్లోని పంట ఉత్పత్తులు మొత్తం తడిసి తీవ్ర నష్టం కలిగించినందున ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన పరిహారాన్ని అందించాలని రైతులు, వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.